"హలో ఉదయార్కర్" అని ఎవరో పిలవటంతో నా పై ప్రాణం పైనే పోయింది. అతను మా ఆఫీస్ లో నే వర్క్ చేస్తుంటాడు

"ఏమిటి ఉద్యోగం మానేశావా?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"అవ్వే కాదు" అంటూ తొందరగా చెప్పబోయానుగానీ అతను వినిపించుకో లేదు—

"ఓహో పార్ట్ టైమ్ అన్నమాట! అవున్లే! స్మగ్లింగ్ బెస్ట్ బిజినెస్! ఎంత మంది ఇట్టే లక్షాధికారులయిపోలేదు? హాజీమస్తాన్ చూడు! మొదట్లో తిండి కూడా గడిచేది కాదుట."

పావుగంటసేపు హాజీమస్తాన్ కథంతా చెప్పి వెళ్ళిపోయాడతను

"సాయిరామ్!" నీరసంగా పిలిచాను.

"ఏమిటి?"

"ఇలా లాభం లేదు గురూ! పిల్లల్ని స్కూల్ దగ్గర డ్రాప్ చేయడానికి తల్లిదండ్రులొస్తారు చూడు వాళ్ళని అడిగితే బావుంటుందిగానీ ఇలా అసహ్యంగా కేకలు పెడుతూ అమ్మటం నాకు బావుండలేదు" అన్నాను.

"నీ ఆయిడియా బాగానే ఉంది!" అన్నాడు సాయిరామ్.

సరిగ్గా అప్పుడే ఓ పెద్దమనిషి స్కూటర్ మీద వచ్చి వాళ్ళ పాపను డ్రాప్ చేసి తిరిగి వెళ్ళబోతూండే నేను పరుగుతో వెళ్ళి అడ్డం నిలబడ్డాను.

"మీ పిల్లలకు టెక్స్ట్ పుస్తకాలు కావాలా సార్!"

అతను స్కూటరు ఆపాడు "కావాలి!"

"రండి సార్! తీసుకోండి! రిక్షాలో ఉన్నాయ్! మేము కొన్నధరకే ఇచ్చేస్తున్నాం!"





ఓ ప్రేమ లేఖ.

ప్రియమైన దేవతా!

నీ కోసం సప్త సముద్రాలూ దాటగలను హిమాలయ పర్వతాలు ఎక్కగలను. సహారా ఎడారి దాటగలను. కాకులుదూరని కారడువుల్లో ప్రయాణం చేయగలను. ఇదంతా ఎందుకుతెలుసా కేవలం నీ ప్రేమ కోసం. ఇట్లు నీ ప్రియుడు వీర్రాజు

అన్నట్లు నిన్న రాత్రి వర్షం తుపర పడుతున్నందువల్ల నీకుమాట ఇచ్చిన విధంగా రాలేకపోయాను సారీ!

